

# యదార్థ సౌందర్యం

— కె.ఎన్. యెహరోత్రా

శశిరేఖ కృతజ్ఞతాపూర్వకంగా అతనివైపుచూసి, అన్నాడు విశ్వనాథం కొంచెం క్షమాపణ కోరుకుంటున్న ధోరణిలో. అంటూనే కుర్చీ మంచందగ్గరకి లాక్కుని విసరటం ప్రారంభించాడు. అవ్యక్తి వద్దంటూనే ఉన్నాడు. ఇంతలో శశిరేఖ విసనకర్ర లాక్కుంది. అతను మొహమాట పడ్డాడు.

"మీరు అతిథులు" అన్నాడు విశ్వనాథం.

"పరవాలేదు. చేసిన తప్పుకి ఈమాత్రం సేవ చేస్తే నా మనసుకి తేరటగా ఉంటుంది" అంది.

మూర్తి ముఖం ముడుచుకున్నాడు. అతని ముఖంమీద స్వేదబిందువులు చేరాయి. జేబురుమాలుతో తుడుచుకోటం మర్చిపోయాడు. పరాగ్గా లేచి నుంచున్నాడు.

"ఎక్కడికి?" అన్నాడు విశ్వనాథం.

మూర్తి అతనివైపు తేరిపారచూసి వెంటనే తెలివితెచ్చుకుని మళ్లీ కూర్చున్నాడు.

"ఉక్కగా ఉందా?"

"ఆ ... అవునండీ" అన్నాడు సమాధానం అందుకుని మూర్తి.

"పోనీ వసారాలో కూర్చుందామా?"

"అలాగే" అని లేవబోయి మళ్లీ ఓక్షణం ఆలోచించి శశిరేఖవైపు చిరాగ్గా చూసి, "ఎందుకులెండి, ఇక్కడే కూర్చుందాం" అన్నాడు మూర్తి.

విశ్వనాథం కుర్చీలో జేరగిలబడుతూ సిగరెట్ తీసుకుని మూర్తికి అందించాడు. అతను అలవాటు లేదన్నాడు. విశ్వనాథం తాపీగా సిగరెట్ వెలిగించి మూర్తివైపు చూసి "అసలీ ప్రమాదం ఎలా జరిగిందండీ?" అన్నాడు.

"చేతకాని డ్రైవింగు" అన్నాడు కటువుగా మూర్తి.

కంఠస్వరంలోని ఆ కాఠిన్యానికి ఉలిక్కిపడి తలెత్తి మూర్తివైపుచూసి ముఖం చిట్లించుకుంది శశిరేఖ. విశ్వనాథం కూడా కొంచెం ఆశ్చర్య పడ్డాడు.

శశిరేఖ తన వైపు చూసిన చూపులోని భావాన్ని గ్రహించి మూర్తి కొంచెం పశ్చాత్తాప పడ్డాడు. అయితే ఆమె ముఖం చిట్లించుకోటంతో అతనికి కోపం వచ్చింది.

"అనుభవం లేదా?"

"అనుభవం ఉంటే అలా ఎందుకు జరుగుతుంది?"

శశిరేఖ ముఖం చిన్నబుచ్చుకుంది.

"డ్రైవింగు రానివాళ్లకి వచ్చినవాళ్లని చూస్తే అలాగే ఉంటుంది."

"డ్రైవింగు రానివాళ్లకి అరెస్టయే భయం లేదుగా."

శశిరేఖ ముఖంలో అసహ్యం తాండవించింది అయితే అరెస్టవుతాడనే భయంతోనన్నమాట మూర్తి తనని ఆదుకోటానికి ప్రయత్నించలేదు. తామిద్దరూ కారులోంచి దిగినప్పుడు ఎవరూ చూసిన జ్ఞాపకంలేదుతనకి. మూర్తి నేరం తన భుజాలమీద వేసుకుంటాడని ఒకక్షణం తను ఆశించింది. కోరుకుంది. మూర్తిని కష్టాలపాలు చేయాలనికాదు. కాని అతనికాదర్శమూ, అధికారమూ ఉన్నాయనీ, అతని హృదయవైశాల్యం తాను ప్రత్యక్షంగా అనుభూతిపొందాలనీ, ఆ త్యాగాన్నీ, అనురాగాన్నీ ప్రేమగా స్మరించుకుంటూ జీవిత సాఫల్యం అనుభవించాలనీ తన మనసులో కోరికలు స్పష్టాస్పష్టంగా కలిగాయి. అయితే మూర్తి తను ఆశించిన విధంగా జవాబు చెప్పనప్పుడు అతనికా ఊహ ఒకవేళ తట్టలేదేమోనని సరిపెట్టుకుంది. కాని ఇప్పుడు హృదయం రగులుకుంది. మూర్తి ఇంత స్వార్థంతో ప్రవర్తిస్తాడని తను అనుకోలేదు. జనంమధ్య వేరుమ్మూరాలిగా తను నిలబడ్డ సమయంలో మూర్తి ఏమీ చేయలేక పోయాడు. ఆమె కళ్లల్లో నీళ్లు తిరిగాయి. కాని స్థలం కానిస్థలం కావటంవల్ల లోపలే అణచుకుంది.

మూర్తికూడా మాట జారింతరవాత వాలికకొరుక్కున్నాడు. కాని ఏం చేస్తాడు? కోపంలో శశిరేఖ మరోవిధంగా అర్థంచేసుకుందేమో! ఆమెని బాధపెట్టాలని తనకేమీలేదు. కాని ఆమె బాధ పడుతూనే ఉంది.

"అరెస్టవుతావనిభయపడే పిరికిదాన్నికాను." సుభావంగాఅందిశశిరేఖ. తనసంభాషణ కలిగించిన ఫలితం విశ్వనాథం కనిపెట్టక పోలేదు. మాట తప్పించటం మంచిదని,సమర్థిస్తున్నట్టు అన్నాడు.

"అన్నప్పుడల్లా మనకష్టం అవుతుందామిటిలెండి. అయినా హారన్ సౌండ్ చేస్తే బాగుండి పోయేది."

"అతప్పువాదేలెండి విశ్వనాథంగారూ." శశిరేఖని అనునయించేప్రయత్నంలో అన్నాడుమూర్తి.

"ఏం ?"

"సమయానికి ఓ రేడియోవార్త చెవినపడ్డది. సోవియట్ రాకెట్ చంద్రమండలం చేరిందట."

"అవునవును" అన్నాడు విశ్వనాథం,ఆవార్త విన్న వెంటనే తన భావ పరంపర ఏవిధంగామొదలైఎలా అకస్మాత్తుగా ఆగిపోయిందీ జ్ఞాపకం చేసుకుంటూ.

"మీరు సైంటిస్టని విశ్వనాథంగారూ.సైంటిస్టు ఆవార్తకి ఎలా ఉప్పొంగిపోతాడో ఊహిం

